సాక్షి ఆదిలాబాద్

మంగళవారం | 25 | జూన్ | 2024



ఐటీడీఏ ఎదుట ఆదివాసీల ధర్నా

తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆదివాసీలు కదం తొక్కారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి భారీగా తరలివచ్చి ఐటీడీఏ ఎదుట ధర్నా చేపట్టారు. 8లో▶

అవిశ్వాసంపై కలెక్టర్‌కు నివేదిక

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీపై పెట్టిన అవిశ్వాస ప్రక్రియకు సంబంధించిన సమగ్ర నివేదికను మున్సిపల్ కమిషనర్ సోమవారం కలెక్టర్ రాజర్షి షాకు సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కలెక్టర్ అవిశ్వాసానికి సంబంధించిన తేదీని ఖరారు చేసే అవకాశముంది.

గరిష్టం/కనిష్టం
35.0/27.0

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గాలిలో తేమశాతం పెరగనుంది. పలుచోట్ల వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

కమాండెంట్‌గా నితిక పంత్ బాధ్యతలు



బాధ్యతలు స్వీకరిస్తున్న నితిక పంత్

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని యాపల్‌గూడలో గల రెండో పోలీస్ బెటాలియన్ కమాండెంట్‌గా నితిక పంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమాండెంట్‌గా పని చేసిన పీజేపీజీ ఛటర్జీ బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆమెకు పలువురు అధికారులు, ఉద్యోగులు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నరేందర్

ఆదిలాబాద్‌టౌన్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో సమావేశ మందిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమల కారణంగా జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతీ శుక్రవారం కచ్చితంగా డ్రైడే పాటించేలా చూడాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా మలేరియా నివారణ అధికారి, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి శ్రీధర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

డీఎస్సీలో పోస్టుల సంఖ్య పెంచాలి



నినాదాలు చేస్తున్న నిరుద్యోగులు

ఆదిలాబాద్: డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య పెంచాలని నిరుద్యోగ అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరీలో సోమవారం ఆందోళన నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలను ఈ డీఎస్సీలోనే జతచేసి పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా జిల్లాలో పోస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. తొలిసారిగా టెట్ అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రిపరేషన్ కోసం సమయం తక్కువగా ఉన్నందున, డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేయాలని కోరారు. కార్యక్రమంలో నిరుద్యోగులు దత్తు, సచిన్, సాయి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో హ్యాండ్‌బాల్ అభివృద్ధికి కృషి



హ్యాండ్‌బాల్ అందజేస్తున్న పార్థసారథి

ఆదిలాబాద్: జిల్లాలో హ్యాండ్‌బాల్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని పెటా సంఘం అధ్యక్షుడు పార్థసారథి, హ్యాండ్‌బాల్ జిల్లా అధ్యక్షుడు సాయిని రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు హ్యాండ్‌బాల్స్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి హరిచరణ్, పాఠశాల హెచ్ఎం డెన్ని కౌర్, క్రీడాకారులు జాషువా, పృథ్వీ, చంద్రకాంత్, సింధు, గంగోత్రి, రాధారాణి, శృతి, వైష్ణవి, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ డాక్టర్లు



సమ్మెకు.. సై

- సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాటలో జూడాలు
- రిమ్స్‌లో నిలిచిన వైద్యసేవలు
- 'ఎమర్జెన్సీ'కి మాత్రం మినహాయింపు
- రోగులకు మొదలైన ఇక్కట్లు

ఆదిలాబాద్‌టౌన్: సమస్యల పరిష్కారం కోసం జూనియర్ డాక్టర్లు (జూడా)లు సమ్మెబాట పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మెడికల్ కళాశాలల్లో విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. రెండు, మూడు రోజులుగా నిరసనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో సోమవారం నుంచి సమ్మెకు సై అన్నారు. ఈ ప్రభావం రోగులపై పడుతుంది. రిమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న జూడాలు సోమవారం నుంచి అత్యవసర మినహా మిగతా సేవలన్నింటికీ నో చెప్పారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రిమ్స్ ఆస్పత్రి జూడాలపైనే ఆధారపడి ఉంది. రెగ్యులర్ వైద్యులు ఉన్నప్పటికీ వారు ఉదయం 10 దాటితే గానీ విధులకు రారు. మధ్యాహ్నం ఒంటిగంట దాటితే కనిపించరు. దీంతో రోగులకు జూడాలే పెద్దదిక్కు. వీరే అన్నీ తామై సేవలు అందిస్తుండడం గమనార్హం. అలాంటి వీరు సమ్మెకు దిగడంతో రోగుల ఇక్కట్లు క్రమంగా పెరుగుతున్నాయి.

అత్యవసర సేవలకు ఓకే..

రిమ్స్ ఆస్పత్రిలో దాదాపు 200 మంది జూడాలు ఉన్నారు. వీరందరూ ఓపీతో పాటు మిగతా విభాగాల్లో షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తారు. ఓపీ సేవల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విధులకు హాజరై సాయంత్రం మళ్లీ వైద్య సేవలు అందిస్తున్నారు. రిమ్స్‌లో 150 మందికి పైగా వైద్యులు ఉన్నప్పటికీ సమయ పాలన పాటించకపోవడం, మధ్యాహ్నమే ఇంటిబాట పట్టడం అందరికి తెలిసిన విషయమే. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే జూనియర్ డాక్టర్లు ఫోన్ ద్వారా వివరాలు తెలియజేస్తే అందించే వైద్యం గురించి వారు చెబుతుంటారు. మరికొంత మంది వైద్యులు కాల్ డ్యూటీ నిర్వహిస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు ఉన్నప్పటికీ విధులకు ఎగనామం పెడుతున్నారు. మధ్యాహ్నం తర్వాత కొంత మంది మాత్రమే దర్శనమిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అయితే అత్యవసర సేవలైన గైనిక్‌వార్డు, లేబర్ రూమ్, ఐసీయూ ట్రామాకేర్‌లో విధులు నిర్వహిస్తామని జూడాలు స్పష్టం చేస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరేంత వరకు సమ్మె కొనసాగిస్తామని చెబుతున్నారు.

జూడాల డిమాండ్లు ఇవే..

- స్టైఫండ్‌ను ప్రతినెలా పదో తేదీలోపు చెల్లించాలి. ఇందుకు సంబంధించి ప్రత్యేక జీవో విడుదల చేయాలి.
- కొత్తగా ఏర్పాటైన మెడికల్ కళాశాలలో విద్యార్థులకు హాస్టల్ వసతి, ట్రాన్స్‌పోర్టు సౌకర్యం కల్పించాలి.
- వైద్య కళాశాలల్లో వైద్యులపై దాడులు జరుగుతున్నాయి. పోలీసు అవుట్ పోస్టింగ్ మరింత పటిష్ఠం చేయాలి.
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో పీజీ పూర్తి చేసిన విద్యార్థులను కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియమించాలి. గతంలో ప్రభుత్వం చెప్పిన ప్రకారం రూ.1లక్ష 25వేలు వేతనం ఇవ్వాలి. రూ.95వేలు వేతనం ఇస్తామన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

స్పందించకపోవడంతోనే..



మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పలుమార్లు విన్నవించాం. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే సమ్మెకు దిగాం. సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తాం. స్టైఫండ్ ప్రతినెల 10వ తేదీలోపు చెల్లించాలి.

– రాజు యాదవ్, జూనియర్ డాక్టర్

మౌలిక వసతులు కల్పించాలి..



ప్రభుత్వం మెడికల్ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి. కొత్తగా ఏర్పాటైన కళాశాలల్లో హాస్టళ్లు, ట్రాన్స్‌పోర్టు సౌకర్యం, విద్యార్థులకు వసతులు కల్పించాలి. కనీస వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. జూడాలపై దాడులు పెరిగిపోయాయి. భద్రత పెంచాలి.

– మౌనిక, జూనియర్ డాక్టర్

ఎమర్జెన్సీ సేవలకు హాజరవుతాం..



రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సమ్మె చేపడుతున్నాం. రెండు, మూడు రోజుల పాటు నిరసన చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి. పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లోనే అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా కాంట్రాక్ట్ పద్ధతిన కొనసాగించాలి. ప్రస్తుతం ఎమర్జెన్సీ సేవలకు హాజరవుతున్నాం.

– శైలజ, జూనియర్ డాక్టర్

వినతుల వెల్లువ

- 'ప్రజావాణి'కి స్పందన
- భారీగా తరలివచ్చిన అర్జీదారులు
- అర్జీలు స్వీకరించిన కలెక్టర్



అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ రాజర్షి షా

కైలాస్‌నగర్: పెన్షన్లు రావడం లేదని కొందరు... భూ సమస్యలు పరిష్కరించాలని ఇంకొందరు..హాస్టల్‌లో సీటు కావాలని మరొకరు ఇలా పలు సమస్యలతో తరలివచ్చిన అర్జీదారులతో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సందడిగా మారింది. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టరేట్ సమావేశ మందిరం కిటకిటలాడింది. ఆర్డీవోలు వినోద్ కుమార్, జీవాకర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ రాజర్షి షా బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో మార్పులు

ప్రజావాణి నిర్వహణలో కలెక్టర్ మార్పులు చేపట్టారు. ఇది వరకు బాధితులు కలెక్టర్‌కు అర్జీలు అందించాకే ఆన్‌లైన్ చేసి రశీదు ఇచ్చేవారు. ఇలా చేయడం ద్వారా పూర్తిస్థాయిలో అర్జీలు ఆన్‌లైన్ కావడం లేదని గుర్తించిన కలెక్టర్ ప్రతి అర్జీ ఆన్‌లైన్ చేసేలా చర్యలు చేపట్టారు. అదనంగా మూడు కౌంటర్లు ఏర్పాటు చేయించడంతో పాటు దరఖాస్తులు శాఖల వారీగా ఆన్‌లైన్ అయ్యాకే తన వద్దకు వచ్చేలా ఆదేశించారు. దీంతో శాఖల వారీగా అందిన అర్జీలు, వాటి ప్రగతి వివరాలు నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేలా వెసులుబాటు కల్పించారు.

ఆ ఉపాధ్యాయులనే కొనసాగించాలి



మా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2015లో విధుల్లో చేరిన ఇద్దరు ఉపాధ్యాయులు బడిని ప్రైవేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు. వారు వచ్చిన సమయంలో 12 మందితో మూతపడేలా ఉండగా ప్రస్తుతం 68 మంది విద్యార్థులు చదువుతున్నారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్నారు. అలాంటి ఉపాధ్యాయులను బదిలీ చేయకుండా ఇక్కడే కొనసాగించాలి.

– కరంజి(టి) గ్రామస్తులు, భీంపూర్

పింఛన్లు రావడం లేదు

మాది ఆదిలాబాద్ రూరల్ మండలం చాంద–టి గ్రామం. మా భర్తలు చనిపోయి ఏళ్లు గడుస్తున్నాయి. సర్కారు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకొని ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూనే ఉన్నాం. ఇప్పటికీ పింఛన్ రావడం లేదు. మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

– వితంతువులు, చాంద–టి



పంట చేలల్లోకి వెళ్లే దారిని మూసేశారు..



మాది బజార్‌హత్నూర్ మండలకేంద్రం. గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 137,138లలో గల స్థలం నుంచి చేలల్లోకి వెళ్లేందుకు బండ్ల బాట ఉంది. 50 ఏళ్లుగా ఈ మార్గం గుండానే మేము చేన్లకు వెళ్తున్నాం. అయితే ఈ నెల 21న 138 సర్వే నంబర్‌లోని ఇద్దరు వ్యక్తులు ఈ దారిని జేసీబీతో ధ్వంసం చేసి కాలువగా మార్చారు. దీంతో మాకు దారి లేకుండా పోయింది. వ్యవసాయ పనులు ప్రారంభమైనందున విత్తనాలు విత్తుకునేందుకు, ఎరువులు వేసేందుకు తీవ్ర ఇబ్బందులవుతున్నాయి. మాకు న్యాయం చేయాలని విన్నవించాం.

– రైతులు, బజార్‌హత్నూర్

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

ఆదిలాబాద్‌టౌన్: ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 8వ స్థానం దక్కింది. 3,313 మంది విద్యార్థులు హాజరుకాగా 2,212 మంది (67.77 శాతం) పాసయ్యారు. ఇందులో బాలురు 1,860 మందికి గాను 1,155మంది (62.1శాతం)ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 1,453 మంది హాజరుకాగా, 1057 మంది (72.75శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ విభాగంలో 128 మంది హాజరుకాగా,91మంది (71.09 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

- ద్వితీయ సంవత్సరం విభాగంలో 2,334 మంది పరీక్షకు హాజరుకాగా, 1,479 మంది (63.37 శాతం) ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో ఆరో స్థానం దక్కింది. బాలురు 1,510 మంది పరీక్షకు హాజరు కాగా 914 మంది (60.53శాతం)ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 824 మంది హాజరు కాగా 565 మంది (68.57 శాతం)ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ కోర్సుల్లో 235 మందికి గాను 133మంది (56.60శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇక బాలురు 145 మందికి గాను 74 మంది (51.03 శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 90మందికి గాను 59మంది (65.56శాతం) ఉత్తీర్ణులయ్యారు.

రీకౌంటింగ్ కోసం రూ.100, రీవాల్యువేషన్ కోసం రూ.600 చెల్లించాల్సి ఉంటుందని డీఐఈవో రవీంద్ర కుమార్ తెలిపారు. ఈనెల 25 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్.. అలర్ట్

- పార్టీ ఎమ్మెల్యేలకు అధిష్టానం పిలుపు
- కోవ లక్ష్మి, అనిల్ జాదవ్.. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు
- కేసీఆర్, కేటీఆర్‌తో భేటీ
- జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిక నేపథ్యంలో..



అనిల్ జాదవ్, బోథ్ ఎమ్మెల్యే



కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

సాక్షి, ఆదిలాబాద్: బీఆర్‌ఎస్ పార్టీ అలర్ట్ అయింది. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ గుట్టుగా కాంగ్రెస్‌లో చేరడంతో వెంటనే అప్రమత్తమైంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలకు అధిష్టానం నుంచి పిలుపు అందింది. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం చేరుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. సుమారు గంటన్నర నుంచి రెండు గంటల పాటు భేటీ జరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఎమ్మెల్యేలపై దృష్టి..

రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కరొక్కరుగా అధికార కాంగ్రెస్‌లోకి జారుకుంటున్న నేపథ్యంలో అధిష్టానం అప్రమత్తమై ఫోకస్ పెంచింది. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కాంగ్రెస్‌లో చేరడం గులాబీ పార్టీలో కలవరానికి దారి తీసింది. దీంతో మిగతా ఎమ్మెల్యేల విషయంలో పార్టీ సూక్ష్మంగా దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ నుంచి పిలుపు రావడంతో సోమవారం ఉమ్మడి జిల్లాకు చెందిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది నియోజకవర్గాల్లో కేవలం ఆసిఫాబాద్, బోథ్ నియోజకవర్గాల్లోనే బీఆర్‌ఎస్ గెలుపొందింది. చెరో నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీలు గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా గులాబీ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉండడంతో అధినేతల్లో కలవరం కనిపిస్తుంది. మిగతా ఎమ్మెల్యేలు చేజారకుండా చర్యలు చేపట్టడంలో భాగంగానే ఎర్రవల్లికి పిలిచినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను 'సాక్షి' సంప్రదించగా, సాధారణంగానే అధినేత కేసీఆర్, కేటీఆర్‌లను కలిసినట్లు వివరించారు.

'బడిబాట..అంతంతే'పై కలెక్టర్ ఆరా

- విద్యాశాఖ అధికారులపై సీరియస్
- విద్యార్థుల చేరికపై నివేదిక అందించాలని ఆదేశం

సాక్షి ఎఫెక్ట్..

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా విద్యా శాఖ అధికారులపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. జిల్లాలో పది రోజుల పాటు చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో చేర్పించిన విద్యార్థుల సంఖ్య తక్కువగా నమోదైంది. ఈ పరిస్థితిని వివరిస్తూ 'బడిబాట అంతంతే..' శీర్షికన సోమవారం 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. ఈ మేరకు కలెక్టర్ రాజర్షిషా స్పందించారు. ఆ శాఖ అధికారులను పిలిచి విద్యార్థుల సంఖ్యపై ఆరా తీశారు. వారు అందించిన నివేదిక ప్రకారంగానూ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వహణ, మండలాల వారీగా చేరిన విద్యార్థుల సంఖ్య, డ్రాప్‌అవుట్ వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదిక అందజేయాలని డీఈవో ప్రణీత, సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి



దివ్యాంగుల చట్టంపై అవగాహన ప్రతులను విడుదల చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

- కలెక్టర్ రాజర్షి షా

కైలాస్‌నగర్: జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల జిల్లాస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ సంఘ బాధ్యులు వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దివ్యాంగులకు అవసరమున్న చోట్ల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని బధిరుల పాఠశాల ఏడో తరగతి వరకే ఉందని దాన్ని పదో తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. అలాగే బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని, సంఘ భవనాన్ని త్వరితగతిన పూర్తిచేసేలా చూడాలని కోరారు. స్పందించిన కలెక్టర్.. నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన కల్పించేలా ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు.ఇందులో జిల్లా సంక్షేమాధికారిని సబిత, జెడ్పీసీఈవో రత్నమాల, డీఎంహెచ్‌వో నరేందర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్, ఎల్‌డీఎం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మకు 6,061 దరఖాస్తులు

కైలాస్‌నగర్: చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఆర్థిక చేయూత అందించేందు కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకం కింద జిల్లాలో 6,061 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 18 రకాల చేతివృత్తిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో అందిన దరఖాస్తుల్లో 1,820 వరకు స్టేజ్ 1 లాగిన్‌కు రాగా అందులో 50 దరఖాస్తులను స్టేజ్–2కు పంపించామన్నారు. ఇందులో 23 మందికి ప్రభుత్వం రుణమిచ్చేందుకు ఎంపిక చేసిందన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని పరిశీలించి స్టేజ్–1కు పంపించేలా మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ఆదిలాబాద్, ఉట్నూర్‌లోని ఐటీఐలు, ఆదిలాబాద్ పట్టణంలోని జనశిక్షణ సంస్థాన్ కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లుగా తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ పద్మభూషణ్‌రాజు, సీఎస్‌సీ కేంద్ర జిల్లా మేనేజర్ కే.రాహుల్, డీపీవో శ్రీలత, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, కమిటీ సభ్యుడు రాజు యాదవ్ పాల్గొన్నారు.

'మహిళాశక్తి' కార్యాచరణను అమలు చేయాలి

మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 2024–25 కార్యాచరణ ప్రణాళిక తయారీపై స్థానిక టీటీడీసీలో ఏపీఎంలు, సీసీలతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన మహిళా లబ్ధిదారులను ఎంపిక చేసేలా సీసీలు, ఏపీఎంలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీవో సాయన్న, గిరిజన సంక్షేమశాఖ డీడీ దిలీప్‌కుమార్, ఎల్‌డీఎం ప్రసాద్, బీసీ సంక్షేమాధికారి రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డబ్ల్యూవో పరీక్షలు షురూ

కైలాస్‌నగర్: సంక్షేమ వసతి గృహాల్లోని ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా నిర్వహిస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆన్‌లైన్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పట్టణ శివారులోని నలంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్–1 పరీక్ష నిర్వహించారు. అభ్యర్థులు 9 గంటలకే కేంద్రానికి చేరుకున్నారు. వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటలకు పేపర్–2 పరీక్ష కొనసాగింది. తొలిరోజు ఉదయం నిర్వహించిన పరీక్షకు వంద మందికి గాను 74 మంది హాజరు కాగా, మధ్యాహ్నం పరీక్షకు 73 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పున్నారావ్ తెలిపారు. ఈ పరీక్షలు 29వ తేదీ వరకు కొనసాగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సెంటర్ వద్ద పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే సతీమణి అస్తికల నిమజ్జనం


పిండ ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే

బాసర: చొప్పదండి ఎమ్మెల్యే సత్యం సతీమణి రూప అస్తికలను సోమవారం నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరిలో నిమజ్జనం చేశారు. ఎమ్మెల్యే సతీ మణి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలి సిందే. కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పిండప్ర దానం చేశారు. ఈ కార్యక్రమంలో బాసర పీఏసీ ఎస్ డైరెక్టర్ మమ్మయి నరేష్, తదితరు లు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే పోస్టుపెట్టిన ఒకరి అరెస్ట్

భైంసాటౌన్: ఒక వర్గం మనోభావాలు దెబ్బ తినేలా ఫొటో ఎడిట్ చేసి సామాజిక మాధ్య మంలో పోస్టుపెట్టిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు భైంసా ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్ సోమవా రం తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్య మంలో స్టేటస్ పెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు రావ డంతో కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు పేర్కొన్నారు. అలాగే సదరు ఎడిట్ ఫొటోను పలువురు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారని, అలాంటి చర్యలు మాను కోవాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుం టామన్నారు. పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సామాజిక మాధ్యమా ల్లో పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

వన్యప్రాణిని వేటాడిన ఒకరిపై కేసు

భైంసాటౌన్: వన్యప్రాణిని వేటాడి చంపిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు భైంసా అటవీ శాఖ రేంజ్ అధికారి రమేశ్ రాథోడ్ తెలిపారు. కుభీర్ మండలం మాలేగాం గ్రామానికి చెం దిన భుజంగ్ రెండురోజుల క్రితం ఉడుంను వేటాడి తీసుకెళ్తుండగా అదే గ్రామానికి చెం దిన ఓ వ్యక్తి వీడియో తీసి సామాజిక మాధ్య మంలో పోస్ట్ చేశాడు. సమాచారం అందు కున్న అటవీ శాఖ అధికారులు సోమవారం గ్రామంలోని భుజంగ్ ఇంటికి వెళ్లి ఆరా తీయ గా అప్పటికే ఆ ప్రాణిని చంపినట్లు ఒప్పుకు న్నాడు. దీంతో అతన్ని భైంసాలోని రేంజ్ కార్యాలయానికి తరలించారు. విచారణ అనంతరం కేసు నమోదు చేసి కోర్టుకు తర లించారు. వన్యప్రాణులకు హాని కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ వో హెచ్చరించారు. ఆయన వెంట డీఆర్‌వో ఇర్ఫానుద్దీన్, బీట్ అధికారులు లెనిన్, హరిలత, తదితరులు ఉన్నారు.

నాటుసారా తయారీదారుడికి జరిమానా

ఇచ్చోడ: నాటుసారా తయారు చేస్తున్న ఒక రికి రూ.70 వేల జరిమానా విధించినట్లు ఎక్సై జ్ సీఐ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. సోమ వారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోథ్ మండలంలోని నారాయ ణ్‌పూర్ గ్రామానికి చెందిన జాదవ్ రమేశ్ నాటుసారా తయారు చేస్తుండగా పలుమార్లు ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడ్డాడు. కేసులు నమోదు చేసినప్పటికీ నాటుసారా తయారీ మానక పోవడంతో ఎక్సైజ్ శాఖ నిబంధనల మేరకు రూ.70 వేల జరిమానా విధించారు.

ఇరువురిపై దాడి కేసు నమోదు

లోకేశ్వరం: మండలంలోని హవర్గ గ్రామానికి చెందిన పర్స భోజన్నకు అదే గ్రామానికి చెం దిన లక్ష్మణ్‌కు రెండేళ్లుగా భూతగాదాలు ఉన్నాయి. సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం భోజన్న చేనుకు వెళ్లగా అప్ప టికే లక్ష్మణ్, అతని భార్య గోదావరి అక్కడ ఉన్నారు. ఇరువురి మధ్య వాగ్వాదం జరగగా లక్ష్మణ్ చేతిలో ఉన్న పారతో భోజన్న తలపై కొట్టడంతో గాయాలయ్యాయి. కుటుంబ స భ్యులు నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నాడు. విషయం తె లుసుకున్న ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్, ముధోల్ సీఐ మల్లేశ్, లోకేశ్వరం ఎస్సై మోహా న్‌రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు లక్ష్మణ్, గోదావ రిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పొలాల్లో మృత్యుపాశాలు

పంట పొలాల్లో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ తీగలు అన్నదాతల పాలిట శాపంగా మారుతున్నాయి. వంగిన స్తంభాలు, వేలాడుతున్న తీగలు రైతులను కలవర పెడుతున్నాయి. ఏటా రైతులతో పాటు మూగ జీవాలు సైతం పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో అన్నదాతలు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో సాగు మొదలుపెడుతున్న అన్నదాతలను పంట పొలాల్లో వంగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, కంచెలు లేని టాన్స్‌ఫార్మర్లు భయందోళనకు గురిచేస్తున్నాయి.

- ప్రమాదకరంగా వంగిన స్తంభాలు
- వేలాడుతున్న విద్యుత్ తీగలు
- విద్యుదాఘాతంతో మూగజీవాల మృత్యువాత
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు
- పట్టించుకోని అధికారులు


కన్నెపెల్లి మండలం కొత్తపల్లి శివారులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం వద్ద విత్తనాలు వేస్తున్న కూలీలు

మంచిర్యాలఅగ్రికల్చర్: ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలతో రోజూ ఎక్కడో ఒకచోట మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నా రైతులు ప్రమాదా లకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టిం చుకోవడం లేదు. వ్యవసాయంలో రైతుకు వెన్నుద న్నుగా నిలిచే వేలాది రూపాయల విలువైన కాడెద్దు, ఆవులు, గేదెలు, మేకలు విద్యుత్‌షాక్‌తో మృతి చెం దుతుండడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతు న్నారు. జిల్లాలోని చాలా గ్రామాల్లో పంటచేలలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. స్తంభాలు ఒకవైపుకు వంగి ప్రమాదక రంగా ఉన్నాయి. అధికారులు పట్టించుకోకపోవడం తో రైతులే మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి నె లకొంది. రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం చే నుకు వెళ్లాలంటే జంకుతున్నారు. కొన్ని గ్రామాల్లో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలకు గత్యంతరం లేక కర్రలను పాతి సపోర్ట్‌గా ఉంచుతున్నారు.


బెల్లంపల్లి మండలంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మూడు గేదెలు (ఫైల్)

ప్రమాదభరితంగా వైర్లు

పంటచేలలో బోరుబావుల తవ్వకాలు పెరిగాయి. గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలు పెరిగాయి. ఇటీవల ప్రకృతి విల యాలు, తుపాన్ కారణంగా ఆ స్తంభాలు నేలకొర గడంతో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

ఇటీవలి కొన్ని ఘటనలు

- ఈ నెల 20న భీమారం మండలం కొత్త గూడెం గ్రామ సమీపంలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరుకు తగలడంతో బూపల్లి లచ్చన్న, పల్ల శ్రీనివాస్‌కు చెం దిన రెండు పశువులు మృతి చెందాయి.
- ఈ నెల 18న బెల్లంపల్లి మండలం పెర్క పల్లి గ్రామ శివారులోని పంటచేలలో విద్యుత్ తీగలు తెగిపడడంతో అటుగా మేతకు వెళ్లిన మూడు గేదెలు వాటిని తాక డంతో మృతి చెందాయి.
- గత నెలలో దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకి దున్నపోతు మృతి చెందింది.

సీజన్ ముందు పట్టింపేది?

ఏటా యాసంగి సీజన్ ముగిసి వానాకాలం సాగుకు ముందు మే నెలలో పంటచేలన్నీ బీడుభూము లుగా ఉంటాయి. ఆ సమయంలో పొలాల్లో కిందకు వేలాడుతున్న కరెంట్ తీగలను, వంగిన స్తంభాలను సరిచేయాల్సిన అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మేలో మరమ్మతుల పేర పదిరోజుల పాటు గ్రామాలు, పట్టణాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేసి కొన్నిచోట్ల మాత్రమే మరమ్మతులు చేపట్టారు. పంట పొలాలు, మైదాన ప్రాంతాల్లో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన స్తంభాలను సరిచేయలేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో గాలివాన బీభత్సానికి విద్యుత్ తీగలు తెగిపోవడం తో మేతకు వెళ్లిన మూగజీవాలు వాటిని తాకి మృ త్యువాత పడుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, విద్యుత్ తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

స్తంభాలు సరిచేయాలి

పంటచేలలో ఒకేవైపునకు వంగి ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉంది. కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన స్తంభాలు సరిచేయాలి. భయంతో విద్యుత్ తీగల కింద దుక్కులు దున్నలేకపోతున్నాం. వర్షాకాలం అనేక ఇబ్బందులు పడుతున్నాం.

– సీహెచ్ బాపు, కొత్తపల్లి, కన్నెపెల్లి మండలం

ప్రమాదాల నివారణకు చర్యలు

పంటచేలలో వంగిన స్తంభాలు, లూజుగా ఉన్న విద్యుత్ తీగలు సరిచేస్తున్నాం. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేస్తున్నాం. కురుస్తున్న వర్షాలకు భూమి మెత్తబడి కొన్నిచోట్ల స్తంభాలు వంగిపోతున్నాయి. రైతులు ఫొటోలు తీసి పంపించడంతో వెంటనే సంబంధిత ఏఈలు వెళ్లి మరమ్మతులు చేపడుతున్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– శ్రావణ్‌కుమార్, జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్ఈ)

దొంగలను గుర్తిస్తే సమాచారం ఇవ్వండి


ఇటీవల చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన దుండగులు

ఆదిలాబాద్‌టౌన్: ఇటీవల జిల్లాలో రెండు చోట్ల చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల ఫొటోలను ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్‌రెడ్డి సోమవారం విడుదల చేశారు. తాంసి, బేల మండలాల్లో మహిళల మెడ లోనుంచి గుర్తు తెలియని దుండగులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు తెలిపారు. వారి ఫొటోలను గుర్తించడం జరిగిందని, ఎవరైనా గుర్తు పడితే సమాచారం అందించాలని కోరారు. డీఎస్పీ సెల్: 8712659914, జైనథ్ సీఐ 8712659916, ఆదిలాబాద్‌రూరల్ సీఐ 8712659915 నంబర్లకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

పెరిగిన కడెం నీటిమట్టం



కడెం: కడెం ప్రాజెక్ట్ నీటిమట్టం రెండు అడుగులు పెరిగింది. ఈనెల 23న 673.200 అడుగులు ఉన్న ప్రాజెక్ట్ నీటిమట్టం సోమవారం 675.300 అడుగులకు చేరిందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

వద్దనుకున్నా.. పదోన్నతులు!

- వెబ్‌ఆప్షన్ ఇవ్వకున్నా టీచర్లకు ప్రమోషన్
- విద్యాశాఖలో అధికారుల తీరిదీ

ఆదిలాబాద్‌టౌన్: విద్యాశాఖ తప్పిదంతో పదోన్న తుల కోసం నిరీక్షిస్తున్న కొంత మంది ఉపాధ్యాయు లకు అన్యాయం జరిగింది. ఎస్జీటీ పదోన్నతుల్లో భాగంగా జిల్లాలో 420 మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు లభించాయి. అ యితే పదోన్నతులకు సంబంధించి ఆన్‌లైన్‌లో ప్ర క్రియ నిర్వహించారు. సాంకేతిక, పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధికారుల తప్పిదం కారణంగా పదోన్న తులు పొందాల్సిన కొంత మంది టీచర్లు ప్రమో షన్‌కు దూరమయ్యారు. జిల్లాలో 51 మంది ఎస్జీటీ లు పదోన్నతి కోసం సీనియారిటీ జాబితాలో ఉన్నారు. అయితే వారు తమకు పదోన్నతి వద్దని సర్టిఫికెట్ల పరిశీలన చేయించుకోలేదు. వెబ్ ఆప్షన్ లు సైతం పెట్టుకోలేదు. అయినప్పటికీ వారికి పీఎస్ హెచ్‌ఎంలుగా పదోన్నతి కల్పించారు. వీరి నుంచి నాట్ విల్లింగ్ తీసుకోకపోవడంతో ఈ సమ స్య తలెత్తింది. ప్రస్తుతం ఈ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వారికి లభించిన పదోన్నతి స్థానం లో విధుల్లో చేరడం లేదు. దీంతో ఆ పాఠశాలల్లో విద్యార్థులకు నష్టం వాటిల్లుతుంది. అలాగే మరో 20మంది ఉపాధ్యాయులు రెండు సబ్జెక్టుల్లో పదో న్నతులు లభించడంతో ఒక్క పోస్టులో చేరారు. మరో పోస్టులో చేరకపోవడంతో మరో 20 మంది ఉపాధ్యాయులకు, ఆయా పాఠశాలల్లోని విద్యార్థు లకు నష్టం జరుగుతుంది. మావల మండల కేం ద్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎస్జీటీగా పనిచే స్తున్న హీరాబాయి పదోన్నతి కోసం సర్టిఫికెట్ల పరిశీలన చేయించుకోలేదు. విద్యాశాఖ సిబ్బంది పదోన్నతి తీసుకుంటారా అనే విషయాన్ని అడగ గా, తాను తీసుకోనని స్పష్టం చేశారు. వెబ్ ఆప్షన్ కూడా పెట్టుకోలేదు. అయినప్పటికీ ఆమెకు తలమ డుగు మండల కేంద్రంలో పీఎస్ హెచ్‌ఎంగా పదో న్నతి కల్పించారు. కానీ ఆమె పదోన్నతి తీసుకునేం దుకు నిరాకరించారు. ఇలాంటి వారు జిల్లాలో 71 మంది వరకు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

గుట్కా రూపుమాపడమే లక్ష్యం

- ఎస్పీ గౌస్ ఆలం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో గుట్కా రూపుమాపడమే లక్ష్యమని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని డైమండ్ ట్రాన్స్‌పోర్ట్ గోదాంలో సోమవారం తనిఖీలు నిర్వహించగా రూ.41,31,500 విలువైన గుట్కా లభించినట్లు తెలిపారు. గుట్కా వ్యాపారం నిర్వహిస్తున్న ఖానాపూర్‌కు చెందిన షేక్ రహెమతుల్లా, అస్లమ్ ట్రేడర్స్ యజమాని అర్బాత్‌ఖాన్, సైఫుల్లా ఖాన్, షమీఉల్లాఖాన్, ఫసీ ఉల్లాఖాన్, సాజిదుల్లాఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గోదాం నుంచి దరివల్ టొబాకో, అన్వర్ టొబాకో, ఆర్‌ఎల్‌ఎక్సల్, 999 షార్ట్, యూకో, తోటా, జీకే టొబాకో తదితర 20 రకాల టొబాకోను సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ దాడులు నిరంతరంగా కొనసాగుతాయన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నార్నూర్: మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికుడిగా పనిచేస్తున్న కాంబ్లె బాలాజీ (50) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కేబీసీ నారాయణ, వార్డెన్ అనిత సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ.20 వేల నగదు అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఐటీడీఏ అధికారులు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

లారీ ఢీకొని ఒకరు మృతి


మోహన్(ఫైల్)

భైంసాటౌన్: లారీ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘ టన పట్టణంలోని భోకర్ చౌరస్తా సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎండీ షరీఫ్ కథనం ప్రకారం.. దేగాం గ్రామానికి చెందిన చెట్టుకింది మోహన్(35) ఆదివారం రాత్రి బైక్‌పై భైంసా నుంచి దేగాంకు వెళ్తుండగా భోకర్ చౌరస్తా సమీపంలో గుర్తు తెలి యని లారీ ఎదురుగా ఢీకొట్టింది. మోహన్ కు తీవ్రగాయాలు కావడంతో గమనించి న స్థానికులు పోలీసు లకు సమాచారం ఇ చ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. సోమవారం మృతుని సోదరుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

కుంటాల: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రజనీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓలా గ్రామానికి చెందిన బొమ్మెన ప్రకాష్ (36) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో మద్యానికి బానిసై ఆదివారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం తెల్లవారుజామున గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య బొమ్మెన రీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన కారు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఈద్గామ్ చౌరస్తా సమీపంలో ఆదివారం రాత్రి ఆటోను కారు ఢీకొట్టిన ఘటనలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రశాంత్ పని నిమిత్తం ఆటోలో స్థానిక మంజులాపూర్ వెళ్లి వస్తుండగా ఈద్గామ్ చౌరస్తా సమీపంలో కారు ఢీకొట్టింది. ఆటో పూర్తిగా దెబ్బ తినడంతో పాటు ప్రశాంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా


అర్జీలు స్వీకరిస్తున్న పీవో ఖుష్బు గుప్తా

ఉట్నూర్‌రూరల్: గిరిజనుల సమస్యల పరిష్కా రానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీ డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుం డి వచ్చిన గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరిం చారు. నేరడిగొండ మండలం బుగ్గారంకు చెం దిన స్వాతి అటవీహక్కు పత్రంపై పేరు మార్చాలని, ఇంద్రవెల్లి మండలం మర్కగూ డకు చెందిన భీంరావు కిరాణా దుకాణం మం జూరు చేయించాలని, ఉట్నూర్‌కు చెందిన శశిరేఖ గురుకుల పాఠశాలలో ఉద్యోగం ఇప్పిం చాలని, నేరడిగొండ మండలం చించోలికి చెం దిన సూర్యమణి రుణం ఇప్పించాలని కోరారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పీవో సం బంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్ర మంలో ఏపీవో కనక భీంరావు, డీడీ దిలీప్‌కు మార్, అదనపు వైద్యాధికారి బాలు, ఆర్సీవో గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

టేకుచెట్లు నరికిన వ్యక్తికి జైలు

కడెం: మండలంలోని అల్లంపల్లి గ్రామ శివారు లో పోడు వ్యవసాయం కోసం టేకు చెట్లను నరికిన అదే గ్రామానికి చెందిన కోమటి చిన్నయ్య కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్వో శంకర్ పేర్కొన్నారు. 14 రోజుల జైలు శిక్ష విధించడంతో సోమవారం నిందితుడిని జిల్లా కేంద్రంలోని సబ్ జైలుకు తరలించారు.

రహదారిపై డీసీఎం బోల్తా

కడెం: మండలంలోని ఉడుంపూర్ సమీపంలో గండిపోచమ్మ ఆలయం వద్ద రహదారిపై సో మవారం అదుపుతప్పి డీసీఎం బోల్తా పడింది. రహదారికి అడ్డంగా పడిపోవడంతో ఉట్నూర్ -జన్నారం, కడెం మధ్య వాహనాలు నిలిచిపో యాయి. సుమారు గంట పాటు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు రోడ్డుపై నిరీ క్షించారు. అనంతరం ప్రయాణికులే డీసీఎం పక్క నుంచి తాత్కాలిక దారి చేయడంతో వాహనాల రాకపోకలు సాగాయి. ఈ ప్రమా దంలో డీసీఎం డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

నేరడిగొండ: మండలంలోని గాజిలి గ్రామానికి చెందిన పెందూర్ మహేష్ (19) అనుమా నాస్పద స్థితిలో మృతిచెందాడు. సోమవారం ఉదయం గ్రామ సమీపంలో గల అడవిలో గుర్తు తెలియని మృతదేహం ఉందనే సమా చారంతో పోలీసులు వెళ్లి చూడగా శవం కుళ్లిపోయి గుర్తు పట్టలేని స్థితిలో ఉంది. మృత దేహంపై ఉన్న బట్టలను చూసిన గ్రామస్తులు పెందూర్ మహేష్‌దేనని గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాం త్ తెలిపారు. వారం క్రితం బోథ్ మండలం సాంగ్విపల్లెలో ఉన్న తన మేనమామ ఇంటికి విత్తనాలు వేసేందుకు వెళ్లినట్లు మృతుని తల్లి జైతుబాయి తెలిపింది. మృతికి మేనమామలు యాదవ్‌రావు, లక్ష్మణ్ కారణమని ఆరోపించిం ది. వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది.

ఐటీడీఏ ఎదుట ఆదివాసీల ధర్నా


ఐటీడీఏ ఎదుట బైఠాయించిన ఆదివాసీలు

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో అనేక ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ ఎదుట ఆదివాసీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందె బ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపూరావు మాట్లాడు తూ లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించా లని, షెడ్యూల్డ్ ప్రాంతంలో మెగా డీఎస్సీ ఏర్పాటు చేయాలని, ఐటీడీఏలో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, జీవో 3ను యథావిధిగా కొనసాగించా లని, పోడుభూములు సాగుచేసుకుంటున్న ఆదివా సీ రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, 1/70, పెసా, అటవీ హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో జీవో 317 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. స్వరాష్ట్రంలోనైనా ఆదివాసీలకు న్యాయం జరు గుతుందనే ఆశతో ఉన్న తమకు అన్ని విభాగాల్లో అసంతృప్తి ఎదురవుతుందన్నారు. అనంతరం సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తాకు అందజేశారు. పీవో మాట్లాడుతూ ఐటీడీఏ మీదేనని, ఏ సమస్య ఉన్నా నేరుగా కార్యా లయానికి వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. తన తో సాధ్యమైన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆదివాసీలు, సంఘాల నాయకులు శాంతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఆధ్వర్యంలో బందోబ స్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బుర్ర పోచ్చయ్య, వర్కింగ్ ప్రెసి డెంట్ గోడం గణేశ్, నాయకులు తిరుపతి, కుమ్ర శ్యాంరావు, నగేశ్, జంగు, విజయ్, గోపీచంద్, రేణుక, పుష్పరాణి, తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు

ఖానాపూర్: సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టు బడి రుణమాఫీ చేస్తున్నాడని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీపై కేబినెట్ ఆమోదం తెలపడంతో సోమవారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రభుత్వ బడులకు పూర్వవైభవం తెస్తాం

ప్రభుత్వ బడులకు పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ బడిలో ఆంగ్లమా ధ్యమంతో పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. రోడ్డు వైడింగ్ పనుల్లో పాఠ శాల స్థలం పోయినప్పటికీ విద్యార్థులకు ఎటువం టి ఆటంకం లేకుండా తరగతులు నిర్వహిస్తామ న్నారు. దీనిపై తల్లిదండ్రులు అధైర్యపడవద్దన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైతే వీవీలను నియమిస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, నాయకులు దయానంద్, నిమ్మల రమేశ్, షబ్బీర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

'నకిలీ' కేసులో నిందితుల బెయిల్ రద్దు

ఆదిలాబాద్‌టౌన్: నకిలీ విత్తన కేసులో ప్రధాన నిం దితుల బెయిల్‌ను జిల్లా జడ్జి రద్దు చేశారని డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. గతనెల 25న ఆదిలాబాద్ పట్టణంలో పెద్ద ఎత్తున నకిలీ విత్తన తయారీ కేం ద్రాన్ని నెలకొల్పి రైతులను మోసగించే ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి దాదాపు 500 కేజీల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకు న్నారు. వాటి విలువ రూ.19లక్షల వరకు ఉంటుం దని డీఎస్పీ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా సెషన్స్ కోర్టులో రివిజన్ ఫైల్ చేశా మని, వాదనలు విన్న జిల్లా జడ్జి ప్రభాకర రావు వారి బెయిల్‌ను రద్దు చేసి మూడు రోజుల్లో లొం గిపోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు గానూ సోమవారం సామ అశోక్ రెడ్డి, రాజేందర్ మున్సిఫ్ కోర్టులో లొంగిపోగా కోర్టు 14 రోజుల జుడీషియల్ రిమాండ్ కస్టడీ విధించడంతో జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని జాల్నా, కర్ణాటక, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో గల వీరి కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహి స్తూ విచారించేందుకు జిల్లా పోలీసుల తరఫున ప్రధాన నిందితులను పది రోజులు పోలీసు కస్టడీ కోరడం జరిగిందన్నారు. నేరానికి పాల్పడిన నిం దితులకు ఆశ్రయం ఇచ్చిన షాపు ఓనర్లకు నోటీసు లు జారీ చేయనున్నట్లు తెలిపారు. గోదాంను తహ సీల్దార్ సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరుగు తుందన్నారు.

లారీని ఢీకొట్టి ఇద్దరు మృతి


చుంచు సురేష్ (ఫైల్)


పెద్ద సాయన్న (ఫైల్)

నేరడిగొండ: మండలంలోని రోల్‌మామడ టోల్‌ప్లా జా వద్ద సోమవారం రాత్రి 10 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెం దారు. మండల కేంద్రానికి చెందిన చుంచు సురేష్ (30), లక్ష్మణచాంద మండలంలోని పార్పెల్లికి చెం దిన పెద్ద సాయన్న (50) బైక్‌పై వచ్చి తిరుగు ప్ర యాణంలో ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొట్ట డంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాల ను బోథ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.